DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 133 మంగళవారం, డిసెంబర్ 30, 2025 , పేజీలు - 06 వెల : 3/-

**మంచిమాట**

నీ జీవితంలో రంగులు వెలిసిపోయినప్పుడు నీ చుట్టూ ఉన్నవాళ్ళ అసలు రంగు బయటపడుతుంది. తట్టుకుని నిలబడు చాలు. నీ జీవితంలో ఇంద్రధనుస్సు తప్పక విరుస్తుంది.

## రాష్ట్రంపై వచ్చే 2 రోజులు చలి పంజా

**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా చలి తీవ్రత మరింత పెరుగుతు ందని, కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధరణం కంటే 2 నుండి 3 తక్కువగా నమోదయ్యే అవకాశం వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే తెలంగాణలో పలు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోతు న్నాయి. ముఖ్యంగా అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఈ జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇక హైదరా బాద్, వికారా బాద్, జగిత్యాల, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి జిల్లాల కు ఎల్లో వాతావరణ శాఖ అలర్ట్ జారీచేసి ంది. పెరుగుతున్న చలి దృష్ట్యా ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు అవసరం అయితేనే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు.



## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**విశాఖపట్నం,డిసెంబర్ 29:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), విశాఖ-గుంటూరు

మిగతా2లో...

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్**

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు**

**కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు**


**అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపె ట్టారు. దివ ంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచా రంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూ డంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రు లు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం మిగతా2లో...

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

**కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 29:** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి

మిగతా2లో...

## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**3న డిప్యూటీ సిఎం షెడ్యూల్ ఖరారు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**




## ప్రాణాంతకంగా చైనా మాంజా



**చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం**

**హైదరాబాద్,డిసెంబర్ 29:** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే మిగతా2లో...



## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**సత్తా చాటిన కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి**

**ఎక్స్ వేదికగా అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,డిసెంబర్ 29 :** ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య మిగతా2లో...

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం**

**డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు**

**పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం**

**సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్**




**హైదరాబాద్,డిసెంబర్ 29 :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు.

మిగతా2లో...

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

**మరోమారు పరిశీలించిన ఛైర్మన్**



**తిరుమల,డిసెంబర్ 29:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్

మిగతా2లో...

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

**ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'**

**అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 29 :**ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

మిగతా2లో...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

**అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనకడుగు**

**తెలంగాణ తెచ్చిన నేతగా కెసిఆర్‌ను గౌరవించాలి**

**మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



# ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం స్టే

(మొదటి పేజీ తరువాయి)
నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకు నేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే.

విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తు దారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్వతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది.

ఈ కేసు ను జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టా లని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసి టర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)
చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)
పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ౧÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూసీ రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూసీ రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామం టూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**హైదరాబాద్,డిసెంబర్ 29 :** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

## - కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని



**హైదరాబాద్,డిసెంబర్ 29:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

(మొదటి పేజీ తరువాయి)
(17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**జగిత్యాల,డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే.కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కల్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కల్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)
పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు. ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక, దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా చైనా మాంజా

(మొదటి పేజీ తరువాయి)
కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు . తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# తిరుమలలో భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)
ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదుపాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ ప్రక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు.

# తహసీల్దార్ను కల్సిన గిరిజాయి కొత్త సర్పంచ్ పెందూర్ అరవింద్.



**బజార్హత్నూర్,డిసెంబర్,29(డిడి9వార్త)**
బజార్ హత్నూర్ తహసీల్దార్ శ్యామ్ సుందర్ను, రెవెన్యూ ఉద్యోగులను, సిబ్బంది ని సోమవారం రోజు గిరిజాయి పంచాయతీ నుంచి కొత్తగా ఎన్నిక అయిన పాలక వర్గం మర్యాద పూర్వకముగా కల్సి సన్మానం చేశారు. పాలక వర్గం ను కూడా తహసీల్దార్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అధికారులతో మాట్లాడుతూ పాలన పరంగా తమ వంతు సహాయ సహకారాలుఅందించాలనికోరారు.అధికారులు కూడా తాము ఎల్ల వేళల అందుబాటులో ఉంటూకార్యాలయం వచ్చిన ప్రజల పనులు పెండింగ్ ఉంచకుండాచర్యలుచేపడుతామనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గిరిజాయి సర్పంచ్ పి. అరవింద్, ఉప సర్పంచ్ మడావి రాధాబాయి, సభ్యులు సక్కుబాయి, కాసుబాయి, లలిత బాయి, కిషన్, భాగ్య శ్రీ,గిరిజాయి గ్రామపెద్దలునాందేవ్ సురేందర్, పటేల్ మోతిరామ్ తదితరులున్నారు.

# రాంపూర్ అంగన్వాడీలో కుక్కర్ పేలుడు

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** నవీపేట్ మండలం రాంపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఘోర ప్రమాదం తప్పింది. చిన్నారుల కోసం కుక్కర్లో పప్పు ఉడికిస్తున్న సమయంలో అది ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనలో సమీపంలో ఉన్న ముగ్గురు చిన్నారులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే రెంజల్ 108 సిబ్బంది లక్ష్మణ్, నయీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన చిన్నారులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వంట చేసే సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను వంట గదికి దూరంగా ఉంచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావ ృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# గంజాయి అమ్మితే పీడీ యాక్ట్ తప్పదు : సీపీ సాయి చైతన్య హెచ్చరిక

**- కోర్టు అనుమతితో 410 కిలోల గంజాయి ధ్వంసం**



**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు చేపడుతోంది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబడిన సుమారు 410 కిలోల ఎండు గంజాయిని సోమవారం అధికారులు దగ్ధం చేశారు. జక్రాన్పల్లి మండలం పడకల గ్రామ శివారులోని శ్రీ మెడికేర్ సర్వీసెస్ (బయో మెడికల్ వేస్టేజ్ ప్లాంట్) లో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమక్షంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. నిబంధనల ప్రకారం కోర్టు అనుమతితో ఈ మత్తు పదార్థాలను మంటల్లో వేసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న గంజాయి రవాణా, విక్రయాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, ఎవరైనా విక్రయాలకు పాల్పడితే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, ఏసీబీ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, వివిధ డివిజన్ల సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ప్లాంట్ ఎం.డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ం

# పోలీస్ ప్రజావాణికి 21 అర్జీలు : సీపీ పి.సాయి చైతన్య




**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి బాధితుల నుండి విశేష స్పందన లభించింది. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి ఆయన 21 ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వెంటనే సీపీ స్పందిస్తూ.. సంబంధిత పోలీస్ స్టేషన్ల సి.ఐలు, ఎస్.ఐలతో ఫోన్లో మాట్లాడారు. ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి, చట్టప్రకారం బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల కోసం ఎవరినో ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీసులను కలవవచ్చని తెలిపారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పారదర్శకంగా సేవలు అందించడమే తమ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రతి సోమవారం నిర్వహించే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భారతదేశ ఆరోగ్యరంగం కుప్పకూలే అంచున ఉంది

**హైదరాబాద్, డిసెంబర్ 29 (డిడి9వార్త)**
చాలా తీవ్రమైన విషయం
భారతదేశ ఆరోగ్యరంగం కుప్పకూలే అంచున ఉంది ు ఈ విషయం భారత పార్లమెంటరీ కమిటీ కూడా అంగీకరించింది.
జీ న్యూస్ తాజాగా విడుదల చేసిన ఒక పరిశోధన నివేదిక ప్రకారం, భారతదేశంలో జరిగే మానవ శస్త్రచికిత్సల్లో సుమారు 44% నకిలీ, మోసపూరితమైనవి లేదా అవసరం లేనివి.అంటే దేశంలో జరిగే ఆపరేషన్లలో దాదాపు సగం రోగులను లేదా ప్రభుత్వాన్ని దోచుకోవడానికే చేస్తున్నారన్న మాట.

**నివేదిక ప్రకారం:**
గుండె శస్త్రచికిత్సల్లో 55%
గరాశేయ తొలగింపు (హిస్టరెక్టమీ) 48%
క్యాన్సర్ ఆపరేషన్లు 47%
మోకాళ్ల మార్పిడి 48%
సిజేరియన్ డెలివరీలు 45%
భుజం, వెన్నెముక మొదలైన మరెన్నో ఆపరేషన్లు నకిలీ లేదా అవసరం లేనివి.మహారాష్ట్రలోని పలు ప్రసిద్ధ ఆసుపత్రులపై జరిగిన సర్వే ప్రకారం, పెద్ద ఆసుపత్రుల్లో ఉన్న సీనియర్ వైద్యులకు నెలకు ?1 కోటి వరకు జీతం ఇస్తున్నారు.
కారణం: ఎక్కువ టెస్టులు, చికిత్సలు, ఆసుపత్రి చేరికలు లేదా ఆపరేషన్లు సూచించే వైద్యులకే ఎక్కువ జీతం ఇస్తారు ు అవి అవసరం ఉన్నా లేకపోయినా.

**(మూలం:**
నివేదిక ప్రకారం, కొన్ని ఆసుపత్రుల్లో మరణించిన రోగులను సజీవులుగా చూపించి చికిత్స పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు ు ఇది అత్యంత దారుణమైన చర్య.ఒక ఘటనలో, ఒక ప్రముఖ ఆసుపత్రి 14 ఏళ్ల బాలుడిని మరణించినప్పటికీ ఒక నెలపాటు వెంటిలేటర్పై ఉంచి "చికిత్స" కొనసాగించింది.తరువాత అతను మ ృతుడని ప్రకటించగా, ఆసుపత్రిని దోషిగా తేల్చి కుటుంబానికి ?5 లక్షల పరిహారం ఇచ్చారు ు కానీ వారి మానసిక వేదనకు ఎవరూ పరిహారం ఇవ్వగలరా?కొన్ని ఆసుపత్రులు మరణించిన రోగులపై తక్షణ శస్త్రచికిత్స అవసరమని చెప్పి, కుటుంబ సభ్యుల నుంచి డబ్బు తీసుకుని, తర్వాత "ఆపరేషన్ సమయంలో మరణించాడు"ప్రకటిస్తారు.ఇలా భారీ మొత్తాలు దోచుకుంటారు.
హెల్త్ ఇన్సూరెన్స్ (మెడిక్లెయిమ్) మోసం
ఇది కూడా అంతే భయంకరమైన విషయం.
భారతదేశంలో సుమారు 68% మందికి ఆరోగ్య బీమా ఉన్నప్పటికీ, అవసరమైనప్పుడు క్లెయిమ్ తిరస్కరించబడుతుందో లేదా కొంతమాత్రమే చెల్లిస్తారో.మిగతా ఖర్చు కుటుంబం భరించాల్సి వస్తుంది.సుమారు 3,000 ప్రసిద్ధ ఆసుపత్రులు నకిలీ క్లెయిమ్ల కారణంగా ఇన్సూరెన్స్ కంపెనీల చేత బ్లాక్లిస్ట్ చేయబడ్డాయి.కోవిడ్ సమయంలో అనేక పెద్ద ఆసుపత్రులు నకిలీ కోవిడ్ కేసులు స ృష్టించి బీమా కంపెనీలను మోసం చేశాయి.మానవ అవయవాల అక్రమ రవాణాఇది భారీ స్థాయిలో జరుగుతోంది.2019లో ఇండియన్ ఎక్స్ప్రెస్ బయటపెట్టిన సంఘటనలో ు కన్పూర్కు చెందిన సంగీతా కశ్యప్ అనే మహిళను ఉద్యోగం పేరుతో ఢిల్లీలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు.ఆమెను "హెల్త్ చెక్అప్" పేరుతో ఫోర్టిస్ ఆసుపత్రిలో చేర్చారు.అద ృష్టవశాత్తూ, వైద్యులు "డోనర్" అనే పదం వాడటం విని ఆమె తప్పించుకుంది.ఆమె ఫిర్యాదు తరువాత డాక్టర్లు, సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్న అంతర్జాతీయ అవయవ రవాణా ముఠా బయటపడింది.

**హాస్పిటల్ రిఫరల్ మోసం**
కొంతమంది వైద్యులు రోగికి తీవ్రమైన వ్యాధి ఉందని అబద్ధం చెబుతూ పెద్ద ఆసుపత్రులకు పంపిస్తారు.
అపోలో, ఫోర్టిస్, ఏపెక్స్ వంటి ఆసుపత్రులు ఈ రిఫరల్ ప్రోగ్రాంలు నడుపుతాయి.
ఉదాహరణకు, ముంబైలోని కోకిలాబెన్ హాస్పిటల్ ఇచ్చిన

**ఆఫర్లు:**
40 రోగులను పంపితే ?1 లక్ష,
50 రోగులకు ?1.5 లక్షలు,
75 రోగులకు ?2.5 లక్షలు.

రోగి పరిస్థితి ఏదైనా కావచ్చు ు వైద్యుడికి రిఫరల్ ఫీజు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమవుతుంది.

**డయాగ్నస్టిక్ టెస్టుల మోసం**
ఇది వేల కోట్ల రూపాయల వ్యాపారం.
బెంగళూరులోని ఒక ప్రసిద్ధ ల్యాబ్పై ఆదాయపు పన్ను దాడిలో ?100 కోట్లు నగదు, 3.5 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు ు ఇవన్నీ వైద్యులకు లంచం ఇవ్వడానికి ఉంచినవే.
డాక్టర్లు అవసరం లేని టెస్టులు సూచించి 40%--%50% కమిషన్ తీసుకుంటారు.చాలా టెస్టులు కాగితాలపై మాత్రమే ఉంటాయి.అందుకే భారతదేశంలో 2 లక్షలకు పైగా ల్యాబ్లు ఉన్నప్పటికీ, కేవలం 1,000 మాత్రమే సర్టిఫైడ్.

**ఔషధ కంపెనీల అవినీతి**
సుమారు 20%--%25 పెద్ద ఔషధ కంపెనీలు ప్రతి సంవత్సరం ?1,000 కోట్లు వైద్యులపై ఖర్చు చేస్తాయి.
కోవిడ్ సమయంలో డోలో టాబ్లెట్ తయారీ కంపెనీ కూడా ఇలాంటి మోసంలో పట్టుబడింది.
వైద్యులు తమ ఔషధాలను సూచించేందుకు క్యాష్, విదేశీ పర్యటనలు, 5 స్టార్ హోటల్లో లగ్జరీ స్టేలు ఇస్తారు.
ఉదాహరణకు, ప్రతి వైద్యుడికి ?3 లక్షల నగదు లేదా ఆస్ట్రేలియా/అమెరికా టూర్ ఇస్తుంది.
హాస్పిటల్ ఔషధ కంపెనీ గూటి మోసం
చాలా కంపెనీలు ఆసుపత్రులకు మందులు, పరికరాలు తక్కువ ధరకు విక్రయిస్తాయి, కానీ ఆసుపత్రులు వాటిని రోగులకు 10 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముతాయి.

**ఇండియా టుడే బయటపెట్టిన ఉదాహరణ:**
కంపెనీ తయారు చేసిన క్యాన్సర్ ఔషధం ఆసుపత్రులకు ?1,950కు విక్రయిస్తే,
రోగులకు ?18,645 వసూలు చేశారు.

**మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**
2016లో ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికలో, కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చినా, వైద్యులను మరియు ఆసుపత్రులను పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొంది.

**నిబంధనలలో (చాలా సార్లు ఉల్లంఘింపబడేవి):**
1. వైద్యులు బ్రాండెడ్ మందులు కాకుండా జనరిక్ మందులు మాత్రమే సూచించాలి.
2. చికిత్సకు ముందు ఫీజు వివరాలు వెల్లడించాలి.
3. ప్రతి పరీక్ష లేదా చికిత్సకు ముందు రోగి అనుమతి తప్పనిసరి.
4. రోగి రికార్డులు కనీసం 3 సంవత్సరాలు నిల్వ చేయాలి.
5. అనైతికంగా లేదా అనర్థంగా వ్యవహరించే వైద్యులను నివేదించాలి.

ప్రభుత్వ పథకాలలో అవినీతి
అగ్నివీరులు, మాజీ సైనికులు వంటి వారు కూడా ప్రభుత్వ పథకాల కింద నకిలీ ఆసుపత్రి చేరికలకు గురవుతున్నారు.లక్షల రూపాయల నకిలీ బిల్లులు రూపొందించి ప్రభుత్వం, ఆసుపత్రులు, అవినీతి అధికారులు డబ్బు పంచుకుంటున్నారు.

# బజార్ హత్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఆరోగ్య జాతర.







ప్రభుత్వ జూనియర్ కళాశాల బజార్హత్నూర్లో ఆరోగ్య జాతర కార్యక్రమాన్ని సోమవారం రోజు నిర్వహించారు . విద్యార్థులు ప్రతిరోజు నేర్చుకొనే పాఠాలు ఆరోగ్య కళాశాల కార్యక్రమములో అనుభవాలను పంచుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషణ ,మానసిక ఆరోగ్యం,ఉద్వేగ పరిపక్వత, యాంటీ డ్రగ్స్, కాలానుగుణ వ్యాధులు, వ్యక్తిత్వ వికాసము తదితర అంశాలను విద్యా సంవత్సరమంతా తెలుసుకొని దానిని అన్వయించుకుంటు న్నట్టు విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలను ప్రోత్సహం చేస్తున్నఆదిలాబాద్ జిల్లాకలెక్టర్ రాజర్సిషా,కళాశాల అధ్యాపకు లకు ఈ మేరకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ విద్యార్థులకు ఆరోగ్య విషయం పట్ల సందేశం ఇస్తూ అవగాహన కల్పించారు.కళాశాల ప్రోగ్రాం అధికారి షిండే జ్ఞానేశ్వర్, అధ్యాపకులు ప్రదీప్ కుమార్,భీమేష్,అశోక్ రెడ్డి,నవీన్ రెడ్డి,వనజ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకే 'ఆపరేషన్ స్మైల్ : అదనపు డీసీపీ బస్వారెడ్డి

**- - జనవరి 31 వరకు కొనసాగనున్న ప్రత్యేక డ్రైవ్**

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ స్మైల్-' కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ.. జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. 18 ఏళ్ల లోపు ఉండి తప్పిపోయిన పిల్లలు, బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న బాలలు, అనాథ పిల్లలను గుర్తించి, వారిని రక్షించి తల్లిదండ్రులకు అప్పగించడమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బలవంతంగా పిల్లలతో వెట్టిచాకిరి చేయించినా, భిక్షాటన చేయించినా అటువంటి వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బంది ఒక మహిళా కానిస్టేబుల్తో కూడిన ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తప్పిపోయిన లేదా ఆపదలో ఉన్న పిల్లల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత




గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సహాయం కోసం డయల్ 100, నిజామాబాద్ 8712577816, ఆర్మూర్ 9440140022, బోధన్ 9440566595 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఆర్.బి సి.ఐ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, సి.డబ్ల్యూ.సి చైర్మన్ సంపూర?, లేబర్ ఆఫీసర్ ప్రభుదాస్, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రతినిధి రాజు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య తదితరులు పాల్గొన్నారు

# బోధన్ కోర్టు ఆవరణలో నిషేధిత వస్తువుల దహనం

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలో అక్రమ కార్యకలాపాలపై న్యాయస్థానం కఠిన చర్య తీసుకుంది. సమాజానికి చేటు తెస్తున్న నిషేధిత వస్తువులను సోమవారం బోధన్ న్యాయస్థాన సముదాయంలో అధికారికంగా ధ్వంసం చేశారు. వివిధ కేసుల్లో పోలీసులు పట్టుకున్న చైనా మాంజా, పాన్ మసాలా ప్యాకెట్లు, మరియు పేకాట కార్డులను కోర్టు ఆవరణలోకి తీసుకువచ్చి బోధన్ న్యాయశాఖ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ (ద్వితీయ శ్రేణి) విశ్రాంత ముఖ్య పరిపాలనాధికారి శేషతల్ప సాయి దగ్గరుండి న్యాయ ప్రక్రియలను పూర్తి చేయించారు. అనంతరం ఆ వస్తువులన్నింటినీ రాశిగా పోసి, నిప్పు పెట్టి పూర్తిగా కాల్చివేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... చైనా మాంజా వల్ల ప్రాణాలు



పోతున్నాయని, గుట్కాల వల్ల ఆరోగ్యం పాడవుతోం దని ఇలాంటి వాటిని సమాజం నుంచి ఏరిపారే యడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. అక్రమ జూదాన్ని ప్రోత్సహించే పేకాట క్లబ్బుల పట్ల కూడా ఇకపై మరింత కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు.

# రైతులు పండించిన పంటలు తింటూ రైతులకే ఎగనామం పెడుతున్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అధ్యక్షా!





**బజార్ హత్నూర్, డిసెంబర్ 29(డిడి9వార్త):-** అసెంబ్లీ శీతాకాల సమావేశం లలో భాగంగా సోమవారం రోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వంతు రాగానే బోథ్ నియోజకవర్గం లోని పలు సమస్యలు అసెంబ్లీ సభ ముందు ఉంచారు. ప్రదానంగా రైతులు పండించిన మొక్క జొన్న, సొయాబీన్ పంటలు కేంద్ర, రాష్ట్రప్రభుత్వం లు కూడా కొనలేక పోతున్నవి.నెల రోజులుగా రైతన్నలు పండించిన పంటలు మార్కెట్యార్డలలో కుప్పలు, తెప్పులు గాపోసుకొని చలిలో గజగజావణుకుతూ మంటలు పెట్టు కొని తీరని కష్టాలు అనుభవిస్తున్నారు. అని తెలిపారు. దేశానికి వెన్నెముక రైతులుఅంటారు. రైతులు పండించినఅన్నము మనం తింటున్నాముఇలా అతను పెట్టె అన్నము తింటూ రైతులకు వెన్నుపోట్లుపొడిస్తే ఎలా అభివ ృద్ధి చేసివాళ్ళమ్ అవుతామని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు నష్టం పోయిన దానికి నష్టపరిహారాలు ఇస్తలేరు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంగా రైతుల పంటలు కొనడం లేదని, నష్ట పరిహారం లు అందలేదని చెప్పటం జరిగిందని, మంత్రులు కూడా రైతుల వద్దకు వెళ్లి వారి దీన స్థితి గతులు తెల్సుకొన్నారు. అయిన ప్రభుత్వంలో గానీ అధికారులలోగానీ చలనంలేదని ఆరోపించారు.రైతులునిత్యం ప్రజా ప్రతినిధులం ఐనమా వద్దకు వచ్చి వారి గోస చెప్తున్నారు. తాము జిల్లా కలెక్టర్ ద ృష్టికి, ఇతర అధికారుల అధికారులు రైతులకు న్యాయం చేయలేకపోవడంకు కారణం ఏమిటోతెలియటం లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సభలో ప్రస్తావనచేశారు. అదే విదంగా ఆయననియో కవర్గం అయిన బోథ్అధికంగా గిరిజనులు ఉన్న నియోజకవర్గం కనుక ఒక ఇంటిగ్రెటెడ్ విద్యా సంస్థ ఏర్పాటు చేయాలని ఉన్న చోటా విద్యా సంస్థలు ఇస్తూనేఉన్నా లేని బోథ్ కు నియోజకవర్గంకు విద్యా సంస్థలు ఇవ్వటం లేదని ఒక మెరుగైన విద్యాసంస్థ మంజూరు ఇస్తే ఇక్కడి పేద గిరిజనులు చదువుకొనే వీలు ఉంటదనిఆయన తెలిపారు. బోథ్ లో100 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ 5 గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. వైద్యం కూడా నా నియోజకవర్గం ప్రజలకు అందని ద్రాక్ష పండేఅయినదని, బోథ్ ను రెవిన్యూ డివిజన్గా చేయాలని దశబ్దాలాతరబడి అక్కడి ప్రజలు డిమాండ్ లు చేస్తున్నారు. ఇప్పుడైనా బోథ్ ను రెవిన్యూ డివిజన్ చేస్తూ అన్ని రకాలు గా అభివ ృద్ధి చేయుటకు ప్రభుత్వం చేయూతను ఇవ్వాలి అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసెంబ్లీలో తెలుపుతూ కోరారు.

# ప్రజావాణి కి 91 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







**కామారెడ్డి, డిసెంబర్ 29(డిడి9 వార్త):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రజా ఫిర్యాదుల విభాగానికి మొత్తం 91 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా అర్జీదారుల నుంచి స్వీకరించి, ఆయా శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అప్పగించామని చెప్పారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు స్పందించాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ అవార్డ్స్ ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమీక్ష











**కామారెడ్డి, డిసెంబర్ 29(డిడి9 వార్త):** జిల్లాలో 07.01.2026 నుండి 09.01.2026 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమాల ఏర్పాట్లపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, కార్యక్రమాన్ని తప్పనిసరిగా విజయవంతం చేయాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), పోలీస్, మెడికల్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొని, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. భద్రత, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, రవాణా, వసతి తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలు, విధి విధానాలను అధికారులు నిర్దేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కామారెడ్డి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.

# బోధన్ ఫ్రూట్ మార్కెట్ గదుల కేటాయింపులో అక్రమాలు : ప్రజావాణిలో ఫిర్యాదు

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల ఫ్రూట్ మార్కెట్ కాంప్లెక్స్ గదుల కేటాయింపులో భారీగా అక్రమాలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలను అప్పగించారని స్థానికులు ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ సమీక ృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఖాజీ సయ్యద్ మోయినుల్లా హుస్సేన్ నేత ృత్వంలో బాధితులు జిల్లా కలెక్టర్ వినయ్ క ృషా?రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ కాంప్లెక్స్‌లో గదుల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెట్టి అనర్హులకు, అన్యక్రాంతులకు గదులను కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, నిజమైన వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. కేటాయించిన పరిధిని మించి దుకాణాలను రోడ్లపైకి విస్తరించడం వల్ల పాత బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ప్రయాణికులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న దుకాణాలకు వెళ్లే మార్గాలను అక్రమంగా అడ్డుకోవడంతో అక్కడ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో ఈ విషయమై స్థానిక మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేటాయింపులను రద్దు చేయాలని, రహదారి ఆక్రమణలను తొలగించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.



# ఎంబీసీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి



**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** జిల్లాలోని ఎంబీసీ కులాల సమస్యల పరిష్కారం, కార్పొరేషన్ పనుల పురోగతిపై సోమవారం జిల్లా కేంద్రంలో సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ఎంబీసీ అధ్యక్షులు పి.అజయ్ కుమార్, జంగమ సమాజం ప్రతినిధి గణాచారి శివకుమార్ అప్ప జిల్లా బీసీ సంక్షేమ అధికారులను కలిసి వివిధ అంశాలపై చర్చించారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరగకుండా చూడాలని, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పారదర్శక విధానాలను అనుసరించాలని వారు కోరారు. జిల్లాలోని ఎంబీసీల అవసరాలను అధికారులకు వివరించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని విన్నవించారు. అధికారుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని వారు ఈ సందరరేగా తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాలో చైనా మాంజాపై ఉక్కుపాదం


**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** ప్రాణాంతకమైన చైనా మాంజా విక్రయాలు, వాడకంపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉక్కుపాదం మోపింది. చైనా మాంజా కారణంగా ఎవరికైనా ప్రాణాపాయం సంభవిస్తే, దానికి కారణమైన వారిపై సెక్షన్ 302 (హత్య నేరం) కింద కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని ప్రజలు, వ్యాపారులు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. చైనా మాంజాను తయారు చేసినా, నిల్వ ఉంచినా లేదా విక్రయించినా చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి జిల్లాకు భారీగా ఈ మాంజా తరలివచ్చినట్లు పోలీసులకు పక్కా సమాచారం ఉందని, ఎవరి వద్దనైనా అట్టి స్టాక్ ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని, కాల్చివేయాలని సూచించారు. రోడ్లపై పారేయడం వల్ల బాటసారులకు, జంతువులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిపారు. చైనా మాంజా అమ్మిన వారి వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే, సదరు విక్రయదారులను కూడా నిందితులుగా పరిగణించి కేసులో చేరుస్తామని వెల్లడించారు. పక్షుల మరణాలకు, మనుషుల గాయాలకు కారణమవుతున్న ఈ సింథటిక్ దారాన్ని పూర్తిగా బహిష్కరించాలని కోరారు. ఎవరైనా చైనా మాంజా వాడుతున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పండుగ పూట ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని, పర్యావరణహితమైన నూలు దారాన్ని మాత్రమే వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# చౌట్ పల్లిలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశి సందరరేగా మంగళవారం తెల్లవారుజా మున 5 గంటల నుంచే భక్తులకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కల్పించను న్నట్లు ఆలయ అర్చకులు శ్రీ అమర్నాథ్ చారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఏటా అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని సౌకర్యాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడం పుణ్యప్రదమని, భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.



# కొప్పర్తి క్యాంప్ సర్పంచ్‌గా ఎం.సతీష్ ప్రమాణ స్వీకారం

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** సాలూర మండలం కొప్పర్తి క్యాంప్ గ్రామ సర్పంచ్‌గా మేదర మెట్ల సతీష్ ప్రమాణ స్వీకారం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన విహారయాత్రలో ఉన్న కారణంగా, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం సోమవారం అధికారికం గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా పంచాయతీ కార్యాలయ ంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల నిబంధనల మేరకు ఆయనతో ప్రత్యేకాధికారి నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తానని ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజల సహకారంతో కొప్పర్తి క్యాంప్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. బాధ్యతలు చేపట్టిన సతీష్‌ను గ్రామస్తులు, అభిమానులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి, ఉప సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్ రావు, వార్డు సభ్యులు అడుసుమిల్లి హన్మంత్ రావు, కాసింధుల మల్లీశ్వరి, పాతూరి నీరజ, కొంపెల్లి భరత్ కుమార్, అబ్దుల్ యాసిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థిని రికార్డు

**- అండర్-14 రన్నింగ్‌లో వర్ధినికి స్వర్ణం**




**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల కేంద్రంలోని టిజీఆర్ జేసి గురుకుల పాఠశాల విద్యార్థిని మండలి వర్ధిని జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటారు. అండర్-14 రన్నింగ్ విభాగంలో ఆమె మెరుపు వేగంతో పరుగెత్తి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందరరేగా జిల్లా క్రీడా అధ్యక్షుడు రాజగౌడ్ వర్ధినికి బంగారు పతకాన్ని అందజేసి అభినందించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్ మాట్లాడుతూ,.. క్రమశిక్షణతో కూడిన క్రీడా సాధన వల్లనే వర్ధిని ఈ విజయం సాధించిందని కొనియాడారు. గురుకుల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని, వర్ధిని విజయం తోటి విద్యార్థులకు సూార్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జగిత్యాల సబ్‌జైల్లో రిమాండ్ ఖైదీ మృతి

**జగిత్యాల, డిసెంబర్ 29(డిడి9వార్త):-** సైబర్ క్రైమ్ కేసులో రిమాండ్‌లో ఉన్న నిర్మల్ జిల్లాకు చెందిన ఖైదీ కొత్వల్ కృష? (43)కి సోమవారం రోజు గుండెపోటు. ఉదయం 8 గంటల సమయంలో గుండెల్లో నొప్పి రావడంతో.. వెంటనే జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలింపుచికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులనిర్ధారణఘటనపై విచారిస్తున్న అధికారులు



# బజార్ హత్నూర్ సర్పంచ్కు అభినందనలు బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీర్.



**బజార్ హత్నూర్, డిసెంబర్ 29(డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్ర సర్పంచ్గాహ్యాట్రిక్ సాధించిన కొత్త సర్పంచ్ పరచ సాయన్నను భారత రాష్ట్ర సమితి తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ సోమవారం రోజు హైదరాబాద్ లో అభినందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్, తుల శ్రీనివాస్,పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జానకంపేట్ సొసైటీ అభివృద్ధికి సహకరించండి

**- మంత్రులు తుమ్మల, పొంగులేటిలకు విన్నపం**



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలం జానకంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని సొసైటీ తాజా మాజీ చైర్మన్ మిద్దె నరేందర్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యతో కలిసి ఆయన రాష్ట్ర మంత్రులను కలిశారు. మొదట మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. జానకంపేట్‌లో ఎరువుల నిల్వ కోసం గోడౌన్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, అలాగే గ్రామంలో నిజామాబాద్ ఎన్డీసీసీబీ బ్యాంక్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి.. సొసైటీ వేబ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, కార్యాలయ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని వారు మంత్రులకు వివరించారు.

# జిల్లాలో యూరియా కొరత లేదుజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్










**కామారెడ్డి,డిసెంబర్ 29(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లాలో యాసంగి పంటలకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లాలో అన్ని కౌంటర్లలో యూరియా విక్రయం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని, యూరియా కొనుగోలు చేసే రైతు ఆధార్ కార్డ్ , పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని సెంటర్ కు విధిగా వెళ్లాలన్నారు. అవసరమైన కౌంటర్ల దగ్గర శామియాన ను ఏర్పాటు చేసి, త్రాగు నీటి వసతినీ కల్పించి యూరియా విక్రయం చేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ కో ఆపరేటివ్ అధికారులకు ఆదేశించారు. యూరియా అమ్మకాలను విధిగా అన్ని సెంటర్లను సందర్శించాలని వివిధ శాఖల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా మండల స్థాయి విజిలెన్స్ టీం లను ఏర్పాటు చేసుకొని అనగా తహశీల్దార్, ఎస్ఐ , ఎంఏవోతో కూడిన టీములను మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారినీ ఆదేశించారు. యూరియా కు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే రాష్ట్ర టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 , జిల్లాస్థాయి టోల్ ఫ్రీ నెంబర్ 8977746047 ను అందుబాటులో ఉంచడం జరిగినదని తెలియజేశారు. యూరియా అవసరం%--%సరఫరా వివరాలుమొత్తం అవసరమైన యూరియా: 39,645 మెట్రిక్ టన్నులు ఈ రోజుకు అందిన మొత్తం పరిమాణం: 24,812 మెట్రిక్ టన్నులు ఇప్పటివరకు పంపిణీ చేసిన పరిమాణం: 16,745 మెట్రిక్ టన్నులు ఇంకా అవసరమైన మిగులు పరిమాణం: 14,833 మెట్రిక్ టన్నులు అంతకు ముందు రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా?రావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర?ం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తాళ్ళ పద్మ

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** ద తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బోధన్‌కు చెందిన సీడీపీఓ తాళ్ళ పద్మ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ గౌడ్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఉద్యోగుల ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కరిపే రవీందర్, ఉపాధ్యక్షులు దారం భూమన్న మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకత్వానికి తాళ్ళ పద్మ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులను ఎఫ్.ఎల్.ఎస్ పరీక్షలకు సంసిద్ధం చేయాలి : బోధన్ ఎంఈఓ నాగయ్య





**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** బోధన్ మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో 3వ తరగతి విద్యార్థులను ఫండమెంటల్ లెర్నింగ్ స్టడీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయాలని మండల విద్యాధికారి నాగయ్య ఆదేశించారు. సోమవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) కాంప్లెక్స్‌లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, 2026 ఫిబ్రవరి 26న 3వ తరగతి విద్యార్థులకు తెలుగు, గణిత విభాగాల్లో ఎఫ్.ఎల్.ఎస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని కోసం ఎస్సీఈఆర్టీ వెబ్‌సైట్ నుండి మాక్ టెస్ట్ పేపర్లను డౌన్‌లోడ్ చేసుకుని, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. జనవరి మొదటి వారం మొదటి మాక్ టెస్ట్ నిర్వహణ, ఫిబ్రవరి లోపు మూడు విడతల మాక్ పరీక్షలు పూర్తి చేయాలని, తుది ప్రవచన నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతికి సంబంధించిన అన్ని రికార్డులను ప్రధానోపాధ్యాయులు క్రమబద్ధంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంఈఓ ఆదేశించారు. అలాగే యూ-డైస్ ప్లస్ లో అన్ని మాడ్యూళ్ల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, మధ్యాహ్న భోజన వివరాలను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేసినందుకు ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులను ఈ సందరరేగా అభినందించారు. ఈ సమావేశంలో జేసీ కాంప్లెక్స్ హెచ్ఎం బాలచంద్రన్, బాయ్స్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆరీఫ్ ఉద్దీన్, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు కిషోర్ కుమార్, శ్రీనివాస్, చక్రవర్తి, హరి, హనుమంతు, నరేందర్, ఎంఐఎస్ నగేశ్, సీఆర్పీలు విజయ్, శివానంద్, విజయరేఖ, యూసుఫ్ పాల్గొన్నారు.

# ఈ నెల 31 నుంచి బడాపహాడ్ ఉర్సు ఉత్సవాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 29(డీడీ9 వార్త) :** వర్ని మండలంలోని ప్రసిద్ధ బడాపహాడ్ హజ్రత్ సయ్యద్ సాదుల్లా హుస్సేనీ దర్గా ఉర్సు ఉత్సవాలను ఈ నెల 31 నుంచి నిర్వహించనున్నట్లు వక్ఫ్ బోర్డు డిప్యూటీ సూపరింటెండెంట్ జమాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జలాల్‌పూర్‌లోని మత పెద్దల నివాసం నుండి గంధాన్ని ఊరేగింపుగా బడాపహాడ్ దర్గాకు తరలిస్తారని వివరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉర్సు ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.






# రాజాసాబ్ ట్రైలర్ 2.0...

## ఇది మరో లెవెల్!

హారర్, కామెడీ, రొమాన్స్ అంశాలతో కూడిన ఎంటర్‌టైనర్‌గా చిత్రం2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్త రిలీజ్‌పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది రాజాసాబ్' నుంచి ట్రైలర్ 2.0 విడుదలైంది. హారర్, కామెడీ, రొమాన్స్ అంశాల కలబోతగా ఉన్న ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. భారీ విజువల్స్, అద్భుతమైన వీఎఫ్‌ఎక్స్‌తో కూడిన ఈ ట్రైలర్‌ను చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.దర్శకుడు మారుతి తనదైన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. "నువ్వు ఒంటరివి కావు" అనే ట్యాగ్‌లైన్‌తో మొదలైన ఈ వీడియో, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇస్తానని హామీ ఇస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్, కామెడీ టైమింగ్ ఆకట్టుకుంటున్నాయి. తమన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటులు సంజయ్ దత్, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'అప్పలసూరి'గా జగపతిబాబు...

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం ఒక కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు పోషిస్తున్న పాత్రను, ఆయన ఫస్ట్ లుక్‌ను సోమవారం అధికారికంగా విడుదల చేసింది.ఈ సినిమాలో జగపతిబాబు 'అప్పలసూరి' అనే శక్తివంతమైన, ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటన మరోసారి మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో జగపతిబాబు తనదైన విలక్షణమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. అసలు, ఆ పోస్టర్ లో ఉన్నది జగపతిబాబే అనేలా ఆయన మేకప్ ఉంది. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం కానుందని తెలుస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.




# 'శంబాల' పై ప్రభాస్ ప్రశంసలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఏడాదికి ఒక సినిమా అంటేనే అభిమానులకు పండగగా ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా మారిపోయారు. భారీ బడ్జెట్ చిత్రాలు, విభిన్న కథలతో తన కెరీర్‌ను కొత్త దిశలో తీసుకెళ్తున్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ప్రభాస్ తాజా చిత్రం 'రాజాసాబ్' విడుదలకు సిద్ధంగా ఉంది.హారర్, కామెడీ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ప్రభాస్ ఓ డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ సినిమాపై అంచనాలను గణనీయంగా పెంచాయి. జనవరి 9న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది.ఇదిలా ఉండగా, తాజాగా ప్రభాస్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సినిమాల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తోటి నటుల విజయాలను గుర్తించి అభినందించడం ప్రభాస్‌కు కొత్త కాదు. ఈసారి కూడా అదే చేశారు. టాలీవుడ్ హీరో ఆది సాయికుమార్ నటించిన 'శంబాల' సినిమా విజయం సాధించడంపై ప్రభాస్ స్పందించారు.ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా "ఆది అండ్ టీమ్‌కు కంగ్రాట్యులేషన్స్... 'శంబాల' సినిమా అద్భుతమైన విజయం సాధించింది" అంటూ ప్రశంసలు కురిపిస్తూ మూవీ పోస్టర్‌ను షేర్ చేశారు. ఆది సాయికుమార్, అర్చన అయ్యర్ జంటగా నటించిన 'శంబాల' సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను పొందడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద కూడా నిలకడగా వసూళ్లు రాబడుతోంది.



# శ్రీవారిని దర్శించుకున్న ఛాంపియన్స్




తిరుమల శ్రీవారిని 'ఛాంపియన్' చిత్ర బృందం దర్శించుకుంది. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్.. స్వామివారి సేవలో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# రూ.600 కోట్లకు అల్లు అర్జున్-అట్లీ సినిమా డిజిటల్ రైట్స్?



టాలీవుడ్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో కొత్త చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే, మ ృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ తదితర స్టార్ హీరోయిన్లు మెరవనున్నారని సమాచారం. అట్లీ, హాలీవుడ్ స్థాయి టెక్నీషియన్లను ఉపయోగించి అత్యాధునిక వీఎఫ్‌ఎక్స్ హంగులతో ఈ చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నాడు. 2027 వేసవిలో రిలీజ్ కానున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ మూవీ ఓటీటీ హక్కుల విషయంలో సరికొత్త రికార్డు స ృష్టించబోతున్నట్టు సమాచారం. నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ రైట్స్ కోసం ఈ చిత్రానికి ఏకంగా రూ. 600 కోట్ల ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఇది అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' కోసం పొందిన రూ. 275 కోట్ల రికార్డును రెట్టింపు కంటే ఎక్కువగా అధిగమించడం విశేషం. అదే జరిగితే... దాదాపు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌లో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇండియన్ సినీ చరిత్రలో అత్యధిక ఓటీటీ రేట్ సాధించిన సినిమా అవ్వనుంది.ఈ భారీ డీల్ వార్త సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య పెద్ద చర్చకు కారణమవుతోంది. అల్లు అర్జున్ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ఇది మా హీరో రేంజ్" అంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.

# లెనిన్ కోసం భాగ్య శ్రీ వెయిటింగ్..!

అందం, అభినయం ఉన్నా కూడా హిట్ అందుకోవడంలో కాస్త వెనుకబడి ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. పరెఫెక్ట్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ అమ్మడు తొలి సినిమా మిస్టర్ బచ్చన్ తోనే యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరేట్ అయ్యింది. మిస్టర్ బచ్చన్ సరిగా మెప్పించలేకపోయినా విజయ్ దేవరకొండ కింగ్ డం తో సత్తా చాటుతుందని అనుకోగా ఆ సినిమాలో ఆమెది హీరోయిన్ కి తక్కువ సైడ్ రోల్ కి ఎక్కువ అన్నట్టుగా చేశారు. కనీసం ఆ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య ఉన్న సాంగ్ కూడా తీసేసి భాగ్య శ్రీ ఫ్యాన్స్ ని హర్ట్ అయ్యేలా చేశారు.

ఆ సినిమా రిజల్ట్ ని ఊహించని భాగ్య శ్రీ కాస్త అప్సెట్ అయ్యింది. ఐతే నవంబర్ లో రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అలరించింది భాగ్య శ్రీ. అందులో ఒకటి కాంత కాగా మరొకటి రామ్ తో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ సినిమా కాస్త సందడి చేసినా కాంత ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఆంధ్రా కింగ్ తాలూకా మంచి సినిమానే కానీ అది ఎందుకో ఆడియన్స్ సరిగా రిసీవ్ చేసుకోలేదు. ఆంధ్రా కింగ్ లో భాగ్య శ్రీ లుక్స్ ఆకట్టుకున్నాయి. ఐతే అమ్మడు నెక్స్ట్ అక్కినేని అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. చేస్తున్న సినిమాలన్నీ రిలీజ్ ముందు బజ్ రావడం ఆఫ్టర్ రిలీజ్ నీరస పడేలా చేయడం భాగ్య శ్రీ కెరీర్ లో ఇప్పటి వరకు అది రిపీట్ అవుతూ వచ్చింది. ఐతే లెనిన్ విషయంలో అది జరగకూడదని అనుకుంటుంది భాగ్యం. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఆమె గ్లామర్ తో పాటు యాక్టింగ్ టాలెంట్ ని ఆడియన్స్ గుర్తించారు. లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే.. సో లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే అమ్మడు తిరిగి ఫాంలోకి వచ్చినట్టే అవుతుంది. అందుకే లెనిన్ సినిమా కోసం భాగ్య శ్రీ ఆసక్తిగా ఎదురుచూస్తుంది. అసలైతే అఖిల్ లెనిన్ కూడా నవంబర్ రిలీజ్ ప్లాన్ చేశారు కానీ పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కాస్త షూటింగ్ అవ్వకపోవడంతో నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి లేదా సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర? స్టూడియోస్ కలిసి లెనిన్ సినిమా నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న లెనిన్ సినిమా నుంచి అప్పట్లో వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేసింది. ఈ సినిమాలో ముందు హీరోయిన్ గా శ్రీలీలను అనుకోగా ఆమెతోనే టీజర్ వదిలారు. కానీ కొంత షెడ్యూల్ అయ్యాక శ్రీలీల డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ఆమె ప్లేస్ లో భాగ్య శ్రీని తీసుకున్నారు. మరి భాగ్య శ్రీ ఎదురుచూస్తున్న హిట్ సినిమా లెనిన్ అవుతుందా లేదా అన్నది ఆ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.



# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ – స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.